

నేటి దినపత్రిక

ఉత్తరాంధ్ర

# సూర్య

బుధవారం
31-1-2024
పేజీలు6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


## కలెక్టర్ లాఠకర్ సేవలు నిరుపమానం

- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



2 లో

### పేదల ఆత్మగౌరవం నిలబెట్టేందుకే

# సంక్షేమ పథకాలు

### మేలు జరిగిన ప్రతీఒక్కరూ ముఖ్యమంత్రికి అండగా నిలవాలి

### రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు

### గుర్లలో ఆసరా సంబరాలను ప్రారంభించిన మంత్రి




**విజయనగరం బ్యూరో, జనవరి 30, మేజర్‌న్యూస్:** మహిళలు, పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారు గర్వంగా తలెత్తుకొనేలా చేయడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ పథకాల ద్వారా మేలు జరిగిన ప్రతీఒక్కరూ ముఖ్యమంత్రికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గుర్ల మండలంలో ఆసరా సంబరాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, పారదర్శకతతో కూడిన పరిపాలనను అందిస్తున్నామని అన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ, ఎటువంటి సిఫార్సులు, లంచాలకు తావులేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. చెప్పింది చేస్తామని, చేసిందే చెప్పుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ ఇంటికీ మేలు చేశామని, మీకు మేలు జరిగిందని భావిస్తే తమ ప్రభుత్వానికి అండగా నిలివాలని ఆయన కోరారు. ఆసరా, చేయూత తదితర మిగతా 2లో

# అధికారం కోసం షర్మిలను కూడా చంపేస్తారేమో ?

### మాజీ మంత్రి అయ్యన్న కీలక వ్యాఖ్యలు



**విశాఖపట్నం. జనవరి 30, మేజర్‌న్యూస్ :** సీఎం జగన్‌కు వ్యతిరేకంగా ఏపీసీసీ చీఫ్ షర్మిల గట్టిగా మాట్లాడుతున్నారని అయితే బాబాయిని చంపినట్లు షర్మిలను చంపుతారని నాకు అనుమానం ఉంది” అంటూ మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిలకు వెంటనే సెక్యూరిటీని పెంచాలన్నారు. సొంత బాబాయిని చంపేశారని, అందుకే తమకు జగన్ మీద అనుమానం ఉందన్నారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఏదో ఒక అంశాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి జగన్‌పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విరుచుకుపడుతున్నారన్నారు. ‘జగన్ చాలా చాలా దుర్మార్గుడు. జగన్‌కు తల్లి, చెల్లి, బాబాయ్ అందరూ ఒక్కటే. అధికారం కోసం ఏమైనా చేస్తాడన్నారు. తగరపు వలస సిద్ధం సభలో జగన్ క్యాట్ వాక్ చేయడానికి శిలువ ను ఉపయోగించుకుంటారా....అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో ఏమి పొడిచావో చెప్పగలవా... రాష్ట్రానికి భస్మాసుర అస్త్రం జగన్...అంటూ ఆరోపించారు. విశాఖ నుంచి భీమిలి బీచ్ వరకూ ఏస్థలాన్నైనా వదిలిపెట్టావా...ఓ ఇంటర్వ్యూ లో సంతోషంగా వెళ్లిపోతానన్నాడు అంటే ఓటమిని ముందుగానే అంగీకరించాడన్నారు. జగన్ ఎక్కడికి వెళ్లిపోతావు..ఎక్కడ దాక్కున్నా లాక్కొని వస్తామన్నారు. ఎస్సీ యువకుడ్ని పొట్టన పెట్టుకున్న వ్యక్తిని పక్కన పెట్టుకుని అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరిస్తావా...తాండవ రిజర్వాయర్ కు నీరురాకుండా చేయాలని చూస్తున్నావన్నారు. ప్రత్యేక హెూదా సాధిస్తానన్నావు , సిపిఎస్ రద్దు చేస్తానన్నావు..జాబ్ కేలండర్ అన్నావు..2 లక్షల 30 వేల ఉద్యోగాలన్నావు...ఏదీ జరగలేదని దుయ్యబట్టారు. పోలీసులతో తప్పుడు పనులు చేయించావు....పోలీసులను కూడామోసం చేశావన్నారు. సంక్షేమ మిగతా 2లో

### విశాఖలో 31మంది

# సీఐలకు పోస్టింగ్స్

### కొత్తగా జోన్-2టాస్క్‌ఫోర్స్ సీఐ

### పొలిటికల్ ఎస్బీ సీఐ పోస్టు

### మహిళా పోలీస్ స్టేషన్‌కు ఇద్దరు సీఐలు

2 లో

### దందాలకు పాల్పడుతున్న

# ఇద్దరిపై రౌడీషీట్

### గణతంత్ర దినోత్సవం రోజున పెందుర్తి పోలీసుల ఉక్కుపాదం

### ఆళ్ల యుగంధర్, ఆడారి శ్రీనివాస్‌పై ఇప్పటికే అనేక కేసులు





**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** భూ కబ్జాలతో పాటు పలు దందాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పెందుర్తి పోలీసులు రౌడీషీట్ తెరిచారు. ఇప్పటికే ఆ పీఎస్ పరిధిలో 40వరకు షీట్లున్నాయి. ఈ ప్రాంతానికి చెందిన ఆళ్ల యుగంధర్‌తో పాటు షీలానగర్‌కు చెందిన ఆడారి శ్రీనివాస్‌పై పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ వారు తమ పంథా వీడలేదని సిబ్బంది గుర్తించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 26న, గణతంత్ర దినోవ్సరం రోజునే వారిద్దరిపైనా రౌడీషీట్ తెరిచారు.

**ఆడారి శ్రీనివాస్**

షీలానగర్‌కు చెందిన ఆడారి శ్రీనివాస్ సాక్ష్యాత్తూ ఏపీఐఐసీ భూముల్నే తనవిగా చెప్పుకొంటూ పలువురికి రిజిస్ట్రేషన్లు చేయించేశారు. భార్య, మామ, బంధువుల సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించి 2009నుంచి అనేక కేసుల్లో నిందితుడిగా రికార్డుల్లోకెక్కారు. విశాఖ డెయిరీ ఉద్యోగుల్నీ మోసం చేసినట్టు ఆరోపణలున్నాయి. దీంతో శ్రీనివాస్ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా ఆయనపై రౌడీషీట్ తెరవాల్సిందేనని సూచించారు.

**ఆళ్ల యుగంధర్**

గవర జగ్గయ్యపాలేనికి చెందిన ఆళ్ల యుగంధర్ 2017నుంచి పలు కేసుల్లో భాగస్వాములయ్యాడు. మరికొందరితో కలిసి మోసాలకు పాల్పడినట్టు పోలీసులు రికార్డులు చెబుతున్నాయి. దీంతో పోలీసులు ఈయనపైనా రౌడీషీట్ తెరిచారు. యుగంధర్, ఆడారి శ్రీనివాస్ కారణంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదముందని, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, వీరి కదలికలపై నిఘా కొనసాగించాల్సిందేనంటూ పోలీసులు సూచించగా, ఉన్నతాధికారులు ఏపీపీఎం పార్ట్%--%1 ప్రకారం రౌడీషీట్ తెరిచారు. అయితే ఈ విషయాన్ని పెందుర్తి పోలీసులు కాస్త గోప్యంగా ఉంచారు

# గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయం

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం బ్యూరో, జనవరి 30, మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈరోజు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయం వద్దనున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల సేవలను నిరంతరం మననం చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు.దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన ఎంతోమంది మహనీయులు చరిత్ర లో నిలిచిపోయారన్నారు. స్వాతంత్ర పోరా టంలో సమరయోధులు చూపిన త్యాగనిరతిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అహింస మార్గంలో స్వాతంత్రం సిద్ధింపజేసిన వైనం చిరస్మరణీయమన్నారు. నగరంలో మూడు లాంతర్ల నుండి సీఎంఆర్ జంక్షన్ వరకు మహాత్మా గాంధీ రోడ్డుగా పిలవబడుతుందన్నారు. ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వద్ద త్వరలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని నెల్కొల్పుతున్నట్లు చెప్పారు. ఆ మిగతా 2లో

# ప్రతీ వార్డులో జనసేన సమావేశాలు

### జనసేన నగర అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్



**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ మరింత బలోపేతానికి నగర కమిటీలో ఆది నుంచి పార్టీ లో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత కల్పించాలని నగర అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం శివాజీపాలెంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంఛార్జిలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర మిగతా 2లో

### సీసీ కెమెరాలు ఎల్‌హెచ్‌ఎంఎస్‌తో

# నేరాల నియంత్రణ




### అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ

**అనకాపల్లి రూరల్, జనవరి 30, మేజర్‌న్యూస్:** వృద్ధురాలి గొంతును తువ్వాలుతో అదిమి బంగారం దోచుకుపోయిన సంఘటనతో అనకాపల్లి ఉలిక్కిపడిరది. పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. రెండ్రోజుల క్రితం ఇక్కడి గవరపాలెంలో ఒంటరిగా ఉంటున్న కర్రి లక్ష్మీ నారాయణమ్మ (67)ను స్థానికంగా సిటీ కేబుల్‌లో పని చేస్తున్న మళ్ల గోవింద్ అనే వ్యక్తి ఆమె ఒంటిపై బంగారంపై కన్నేసి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. దీంతో వృద్ధులు, పిల్లల జీవితాల్ని దృష్టిలో పెట్టుకుని మిగతా 2లో

### అనకాపల్లిలో క్రికెట్

# అకాడమీ నా విజన్

**అనకాపల్లి, జనవరి 30, మేజర్ న్యూస్:** టీమిండియా క్రికెటర్, వికెట్ కీపర్ విశాఖ ముద్దుబిడ్డ భరత్ ని అభినందించి గౌరవ సన్మానం చేసి, బైరా ఫౌండేషన్ తరపున వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని ఫౌండర్, చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి మంగళవారం తెలియజేశారు. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో అనకాపల్లి జిల్లాలో క్రికెట్ అకాడమీ పెట్టాలని, అది తన విజన్ అని తెలియజేశారు. అనకాపల్లి పార్లమెంట్ ప్రాంతం నుంచి ఇండియా టీం కి, ఐపిఎల్ కి ప్రాతినిధ్యం వహించేలా క్రీడాకారులను తయారు చేయడం బైరా లక్ష్యం అని తెలియజేశారు. దీనికి భరత్ సహాయ సహకారాలు అందించాలని కోరగా ఇండియన్ వికెట్ కీపర్ భరత్ స్పందిస్తూ తప్పక తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. దిలీప్ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు

### ట్రాఫిక్‌పై మైనర్లకు

# అవగాహన సదస్సా?

### సీఐపై మండిపడుతున్న తల్లిదండ్రులు



మధురవాడ, జనవరి 30, మేజర్‌న్యూస్:మధురవాడ ఆరవ వార్డు పరిధి విజయం స్కూల్లో రహదారి భద్రత పై అవగాహనా సదస్సు మంగళవారం పీఎం పాలెం ట్రాఫిక్ సీఐ కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి పి. ఎమ్, పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సి.ఐ కాంతారావు అధ్యక్షత వహించగా, గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీమతి ఉమారాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని “మత్తుకు దూరంగా మనవాళ్ళకు దగ్గరగా ఉందాం” అనే అంశంపై ప్రసంగించారు.ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థుల రక్షణతో పాటు వ్యక్తిగత బద్రిత కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. .కాంతారావు ‘గారు మాట్లాడుతూ ‘రోడ్డు సేఫ్టీ ఎవేర్ నెస్ మంత్’ లో భాగంగా విద్యాసంస్థలలోని డ్రైవర్స్, హెల్పర్స్, మేనేజింగ్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, మత్తులకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడం వంటి పలు అంశాల కు పాల్పడితే శిక్షారులని హెచ్చరించారు. అయితే మైనర్ పిల్లలకు ట్రాఫిక్ అవగాహన అవసరమా అని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మత్తు అంటే ఏమిటో తెలియని విద్యార్థుల ముందు మత్తు గురించి మాట్లాడటం తెలియని విషయాలను తెలియజేయడం అందులోనూ యూనిఫారంతో పాటు టోపీ కూడా పెట్టుకోకుండా విధులు నిర్వహిస్తున్న బాధ్యతగల సిఐ కి సూచనలు ఇచ్చేముందు తాను ఏ స్థితిలో ఉన్నారని తెలుసుకో లేకపోవడం సిగ్గుచేటుగా ఉందని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు విద్యార్థులకు పాఠాలు చెప్పే సమయంలో ఆ సమయాన్ని వృధా చేస్తూ అనవసరమైన విషయాలను బోధిస్తున్న యాజమాన్యంపై మండిపడుతున్నారు. స్కూలు పేరు నలుగురికి వినిపించాలంటే పిల్లలను సరైన దారిలో నడిపించి చదువు చెప్పి మంచి మార్కులతో పదిమంది లో పేరు తెచ్చుకోవాలి తప్ప ఇలా అవగాహన సదస్సుల పేరుతో కాలం వెళ్లబుచ్చి పిల్లలను పక్కదోవ పట్టించడం ఎంతవరకు సమంజసం అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు

# లాండ్ ఫీల్‌పై రసాభస!

### -రాజకీయ పార్టీల నాయకుల ప్రసంగాలతోనే ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ



**పరవాడ, జనవరి 30, మేజర్‌న్యూస్:**ఫార్మాసిటీ పరిసర ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే పారిశ్రామిక వ్యర్థాల సాంకేతిక శుద్ధి, నిల్వ కేంద్రం(లాండ్ ఫీల్) ఏర్పాటుపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభసగా ముగిసింది. రాజకీయ పార్టీల నాయకుల ప్రసంగాలతో గందరగోళంగా ముగిసింది. ఫార్మాసిటీలో నూతన ల్యాండ్ ఫిల్ కొరకు రీ సస్టైనబులిటీ లిమిటెడ్ వారు పారిశ్రామిక వ్యర్థాల సాంకేతికత శుద్ధి, నిల్వ కేంద్రం కొరకు తాడి గ్రామం సర్వే నెంబర్ 116లో 50 ఎకరాల భూమిని ఏపీఐసీసీ కేటాయింపు జరిపిన తర్వాత అందులో నూతనంగా ల్యాండ్ ఫీల్ ఏర్పాటు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కొరకు సమావేశం నిర్వహించగా సమావేశానికి ముందు టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యక్రమ వేదిక వద్దకు చేరుకుని తాడి గ్రామానికి మాత్రమే ప్రజాభిప్రాయ సేకరణ పై వివరాలు అందిస్తే సరి కాదని సమీప గ్రామాల ప్రజలకు కూడా దీనిపై సమాచారం ఎందుకు ఇవ్వలేదు అంటూ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను నిలదీశారు. కాగా ల్యాండ్ ఫిల్ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ వద్ద భారీగా పోలీసులను మోహరించి కార్యక్రమానికి వచ్చిన ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జాయింట్ కలెక్టర్ జాహ్నవి మాట్లాడుతుండగా తమకు అవకాశం ఇవ్వాలని అంటూ రాజకీయ పార్టీల నాయకులు రసాభాస చేసి వారి ప్రసంగాలను పూర్తి చేసి కార్యక్రమాన్ని భహి ష్కరిస్తున్నామంటూ వెళ్లిపోయారు. ఈ సందట్లో ల్యాండ్ ఫిల్ కొరకు దరఖాస్తు చేసిన రీసెంట్బులిటీ యాజమాన్యం తమకు అనుకూలంగా ఉన్న వారితో ల్యాండ్ ఫిల్ కు అనుమతులు మంజూరు చేయాలంటూ సమావేశ వేదికపై చెప్పించుకుని వీడియోలు రికార్డింగ్ చేశారు.మరోవైపు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రజాభిప్రాయ సేకరణ సభలో మాట్లాడుతూ తాడి గ్రామాన్ని తరలించిన తర్వాతే ల్యాండ్ ఫీల్డ్ ఏర్పాటు చేయాలని అంటూ మిగతా 2లో

సూర్య
విశాఖపట్నం బుధవారం 31 జనవరి 2024

# కలెక్టర్ లాఠకర్ సేవలు నిరుపమానం

శ్రీకాకుళం/ నరసన్నపేట జనవరి 30, మేజర్ న్యూస్:కలెక్టర్‌గా శ్రీకేష్ లాఠకర్ జిల్లా ప్రజల గుండెల్లో సుస్థిరమైన ప్రేమాభిమానాలను చూరగొన్నారని మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ కు ఆయన వీడ్కోలు పలుకుతూ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండున్నర ఏళ్లకు పైగా జిల్లాలో సేవలందించి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశాలైన నవరత్నాల పథకాలు అమలు చేయడంలోనూ, జిల్లాలో చేపట్టిన కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ముఖ్యంగా కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రి నిర్మాణం, ఉద్దానం రక్షిత మంచినీటి ప్రాజెక్టు, మూలపేట పోర్టు విషయంలో ప్రత్యేక చొరవ చూపారన్నారు. సమగ్ర భూ సమగ్ర సర్వే, ఉపాధి హామీ పథకం అమల్లో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేశారని ప్రశంసించారు. నాడు-నేడు, గ్రామస్థాయి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్లు నిర్మాణం, సచివాలయాలకు సోలార్ వెలుగులు, ఉద్దానం కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు తదితర వాటిలో సమర్థంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించారని కొనియాడారు. ఐఏఎస్ గా ఉన్నత స్థానంలో ఎక్కడ పనిచేసినా జిల్లాపై ఇవే ప్రేమాభిమానాలు కురిపించాలని కృష్ణదాస్ కోరారు.

## గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతమంతా ఆకర్షణయంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అలాగే నగరంలో అనేక ప్రాంతాలలో మహానుభావులు యొక్క విగ్రహాలను నెలకొల్పామన్నారు. సావిత్రిబాయిపూలే, చత్రపతి శివాజీ, వీరబ్రహ్మేంద్రస్వామి, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ వంటి విగ్రహాలను ఏర్పాటు చేసి స్ఫూర్తిగా నిలపగలిగామని చెప్పారు.బాధ్యతగల శాసనసభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నానన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారన్నారు. నగరం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నదే తన అభిమతమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిగంటి శ్రీనివాస్, వెత్సా శ్రీనివాసరావు, కాపుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో జనసేన సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో జనసేన పార్టీ లో నగర కమిటీతో పాటు, వార్డ్ పరిధిలో అన్ని విభాగాల కమిటీ లు త్వరలో పూర్తి చేయాలన్నారు. పార్టీ లో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని , గౌరవ పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే వారికి ముఖ్య పాత్ర పోషించే విధంగా కమిటీలో అవకాశం కల్పించాలని వివరించారు. రానున్న రోజులలో ప్రతి వార్డులో సమావేశాలు నిర్వహించి , పార్టీ మరింత బలోపేతానికి కార్యక్రమాలు రూపకల్పన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు రమేష్ బాబు, వివిధ నియోజకవర్గ ఇంచార్జిలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు తాతారావు, సందీప్, ఉషాకిరణ్, శివా రెడ్డి, ప్రశాంతి పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు

## ఎల్‌హెచ్‌ఎంఎస్‌తో నేరాల నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి)

అన్ని చోట్లా సీసీ కెమెరాలు అమర్చాలని పోలీసులు ఆదేశించారు. వాటి ఉపయోగాన్ని అందరికీ విడమరిచి చెబుతున్నారు. అదే విధంగా లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) వ్యవస్థ వల్ల ఉపయోగాల్నీ వివరిస్తున్నారు.

ఆరోగ్యంగానే ఉన్నా ఆందోళన

తమ ఇంటికి వెళ్లిన సోదరి వృద్ధురాలి పరిస్థితిని చెప్పగా బాధితురాలి కుమారుడు కిషోర్ తక్షణమే స్వస్థలానికి చేరుకున్నారు. విషయం ఏంటంటే వృద్ధురాలి పరిస్థితిని అంచనా వేసిన కిషోర్ సోదరి, బావ ఆమెను ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యంగానే ఉన్న తన తల్లి ఇలా ఒక్కసారిగా కుప్పకూలిపోవడం ఏంటని ఆరా తీయగా అసలు విషయం బయటపడిరది. వెంటనే తన సెల్ ఫోన్‌కు కనెక్ట్ అయి ఉన్న తన ఇంట్లోని సీసీ కెమెరా పరిశీలించగా గోవింద విషయం బయటపడిరది. వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారంపై కన్నేసే నిందితుడు అలా చేశాడని తేలింది. బంగారం దోచేసిన తరువాత ఆమె మృతిచెందారని భావించి 6.5తులాల బంగారం పట్టుకుపోయాడు. దీంతో వృద్ధురాలి కుమారుడు కిషోర్ జరిగిన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మళ్ల గోవిందును అరెస్టు చేశారు. బంగారాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆయన ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

సిబ్బందికి అభినందనలు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ నిందితుడ్ని క్షణాల్లోనే అరెస్టు చేసిన సిబ్బందిని అభినందించారు. నేరాల నియంత్రణకు, నిందితుల్ని గుర్తించేందుకు సీసీ టీవీ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ప్రజలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి డీఎస్పీ వి.సుబ్బరాజు, టౌన్ సీఐ జి.శంకర్రావు, ఎస్సై పి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 31మంది సీఐలకు పోస్టింగ్స్

విశాఖపట్నం: విశాఖ సిటీ పోలీస్ కమిషనర్‌గా డాక్టర్ రవిశంకర్ బాధ్యతలు చేపట్టాక పోలీసింగ్‌ను దూసుకు వెళ్లేలా చేస్తున్నారు. రానున్న ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని ఒకేసారి 31మంది సీఐల్ని బదిలీ చేశారు. నగరానికి కొత్తగా వచ్చిన వారితో పాటు ఇటీవలే సీఐలుగా పదోన్నతి పొందిన వారికి కూడా వివిధ స్థానాల్లో పోస్టింగ్‌లిచ్చారు. ఇలా ఒకేసారి 31మందికి డీవోలేయడం ఇటీవల కాలంలో మంగళవారమే తొలిసారి అని అధికారులే చెబుతున్నారు. ఇదిలా ఉంటే మహిళా పోలీస్ స్టేషన్‌కు ఒకేసారి ఇద్దరు ఉమెన్ సీఐల్నిచ్చారు. అదే విధంగా స్పెషల్ బ్రాంచ్ సీఐగా గాజువాక సీఐ భాస్కరరావును తెచ్చారు. కొత్తగా పొలిటికల్ చూసేందుకు ఎస్బీలో మరో సీఐ పోస్టు క్రియేట్ చేశారు. అదే విధంగా టాస్క్‌ఫోర్స్%--%2 (జోన్%--%2) పేరిట మరో సీఐ పోస్టు తెచ్చారు.

## పల్లె పల్లెకు తెలుగుదేశం.



పలాస జనవరి 30 (మేజర్ న్యూస్):పల్లె పల్లెకు తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి, రెయ్యిపాడు, కొండవూరు గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి జగన్మోహన్ రెడ్డీ పాలనలో జరుగుతున్న అఘాయిత్యాలు, దోపిడీ,దౌర్జన్యాలపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూరాడ మోహనరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ పోతనపల్లి సాంబమూర్తి, ఉపాధ్యక్షులు అరసవెల్లి ఉమామహేశ్వరరావు, సమన్వయకమిటి ఉపాధ్యక్షులు కోడ రామన్న, ఎక్స్ ఎంపీపీ గౌరకల వసంతస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ పుచ్చ ఈశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ణి రమణ, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు పాపారావు, యూనిట్ ఇంచార్జ్ మురిపింటి పాపారావు, సీనియర్ నాయకులు గుల్ల చిన్నారావు, ఆకుల పాపారావు, మాజీ సర్పంచ్ కంబాల దానేసు, సూరాడ పెంటయ్య వంక రామారావు యూనిట్ ఇంచార్జ్ లైశెట్టి భీమరావు గుమపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కుంది దుర్గారావు, రాపాక శాంతమూర్తి, మురిపింటి నారాయణ, సాతుపల్లి కామేశ్వరరావు, శాంతమూర్తి,జగదీష్ కొత్తూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవం నిలబెట్టేందుకే సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

పథకాల ద్వారా మహిళల ఆత్మగౌరవం రెట్టింపయ్యిందని చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలని, సగౌరవంగా తలెత్తుకోవాలన్న గొప్ప లక్ష్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివారు ఒక్కరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఇంత ధైర్యంగా ప్రజలను అడగగలిగే పాలన తాము అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఊరికి త్రాగునీరు, సాగునీరు, రహదారులు, బడి, గుడి, వైద్యం అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. ప్రజల సంక్షేమం, వారి ఆరోగ్యం కోసం నిరంతరం తపన పడే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలబడాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మహిళలను రుణభారం నుంచి విముక్తి చేసేందుకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద ఇప్పటికే మూడు విడతలుగా చెల్లించడం జరిగిందని, నాలుగో విడత క్రింద గుర్ల మండలంలో సుమారు 13వేల 707 మందికి రూ.8.76 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరుగుతోందని తెలిపారు. మహిళల సంతోషమే ముఖ్యంగా అన్నిట్లో వారికే అగ్ర తాంబూలం ఇస్తున్నారని చెప్పారు. పేద ప్రజలకు ఇంగ్లీషు మీడియం చదువుల కల నెరవేర్చడమే కాకుండా, వారు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని తెలిపారు.

గుర్ల మండలంలో ఇంటింటికీ త్రాగునీరు, పంట పొలాలకు సాగునీరును అందించామని చెప్పారు. మిగిలిన ప్రాంతానికి కూడా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా సాగునీరు అందించేందుకు ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి బొత్స సత్యనారాయణకు దక్కుతుందని అన్నారు. ఎంపిపి పొట్నూరి ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, పార్టీ నాయకులు కెవి సూర్యనారాయణరాజు, పొట్నూరి సన్యాసినాయుడు, మండల సమాఖ్య అధ్యక్షురాలు సన్యాసమ్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జిల్లా పశుగణాభివృద్ధి ఛైర్మన్ బి.బంగారునాయుడు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఆర్‌డిఓ బి.శాంతకుమారి, ఎంపిడిఓ కల్యాణి, తాశీల్దార్ పద్మావతి, ఎపిఎం నారాయణరావు, పార్టీ నాయకులు బొత్స సందీప్, రెడ్డి మురళీధర్, వలిరెడ్డి శ్రీనివాసరావు, టి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మహిళా సంఘాలకు ఆసరా చెక్కును అందజేశారు.

# అధికారం కోసం షర్మిలను కూడా చంపేస్తారేమో ?

(మొదటి పేజీ తరువాయి)

పెన్షన్ పై ఇచ్చిన మాట నెరవేర్చుకోలేదు..ఐదేళ్లలో ఒక్కో పెన్షన్ దారుడికి రూ. 25,600 నష్టం కలిగించేలా చేశావన్నారు. ఏపిలో 8,600 కోట్లు బ్రాందీ షాపుల నుంచి అప్పులు తెచ్చావని, 30 లక్షల మందికి ఇళ్లు కట్టానన్నావు...ఒక్కో ఇంటికి నిర్మాణానికి కేంద్రం నుంచి లక్షా 50 వేల రూపాయలు ఇచ్చారని, నీవు ఇచ్చినట్లు ఎలా చెప్పుకుంటావని ప్రశ్నించారు.

విశాఖలో 125 చోట్ల స్థలాలు అమ్మేసావ్ ...

విశాఖలో విలువైన 125 చోట్ల స్థలాలను అమ్మేసి రూ. 25 వేల కోట్లు అప్పులు చేశావని అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. ఆ డబ్బంతా ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. గాదిరాజు ప్యాలెస్ ను స్వాధీనం చేసుకోవాలని చూశావు...పైకి మాత్రం ఏదీ జరగలేదనే రీతిలో వైసిపి నేత కేకే రాజుతో ప్రెస్ మీట్ పెట్టించావన్నారు. ఏది నచ్చితే అది లాగేసుకుంటారా. రైతుల పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు ఎందుకని ప్రశ్నించారు. పొలాల ల్లో వున్న సర్వేరాళ్లపై జగన్ ఫోటో ఎందుకు...స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వకపోవడం ఎక్కడైనా చూశాము...ఒరిజినల్ పత్రాలు లేకుండా బ్యాంకులు అప్పులిస్తాయా..అని అడిగారు.

తనకు ప్రాణహాని వుందని రివాల్వర్ లైసెన్స్ కు రెన్యువల్ కోసం ధరకాస్తు చేసుకున్నానన్నారు. ఎస్పీ గన్ మేన్ ఇస్తామన్నారు..వద్దని నేనే చెప్పాను..ఎందుకంటే నేను ఎక్కడ వున్నానో వారే ఉప్పందిస్తారనే భయం నాకు వుంది....తల్లి ,చెల్లి, బాబాయ్ అనే తేడా లేదు....అయ్యాన్నపాత్రుడు ఒక లెక్కా...షర్మిల పై కూడా అంతమొందించినా ఆశ్చర్యపడక్కర్లేదు....ఆమెకు సెక్యూరిటీ పెంచాలి..షర్మిలకు రాజశేఖర్ రెడ్డి ఆస్తిలో వాటా రాశారు....ఈడీ అటాచ్ మెంట్ లో వున్న ఆస్తులు చేజారిపోతాయనే భయం జగన్ కి వుంది..అవి చేజారిపోతే షర్మిల కు రాజశేకర్ రెడ్డి ఇచ్చిని వాటాను పంచకుండా ఆపుతున్నాడంటూ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యన్నారాయణ, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ, మాడుగుల ఇన్చార్జి కుమార్, టీడీపీ నేతలు పీలా శ్రీనివాస్ , పుచ్చా విజయ్ కుమార్ , మల్లా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి.

- పేదలందరి ప్రయోజనమే జగనన్న ధ్యేయం
- ప్రజలపై బాధ్యత కలిగిన నాయకుడు
- విచక్షణతో విజ్ఞతతో జగనన్నను గెలిపించండి
- మాజీ ఉప ముఖ్యమంత్రిధర్మాన కృష్ణ దాస్
-బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ ధర్మాన కృష్ణ చైతన్య.





నరసన్నపేట జనవరి 30 (మేజర్ న్యూస్): ప్రతి సమస్యకు పరిష్కారం ఆలోచించే దిశగా పాలన సాగిస్తూ, ప్రజలందరి సంక్షేమం కోసం నవరత్నాల ద్వారా లబ్ధిని చేకూర్చి, ఆర్థికంగా మహిళలకు చేయూతని అందించడానికి అమ్మ ఒడి,విద్యా దీవన,ఆసరా, చేయూత,ఇళ్ల పట్టాలు,దిశ చట్టం... మహిళా రిజర్వేషన్ వంటి ఎన్నో కార్యక్రమాల్లో మహిళలను భాగస్వామ్యం చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా క్షపాతిగా నిలిచారని,మహిళా లోకం ఏమిచ్చినా ఆయన రుణం తీర్చుకోలేనిదని, విలువైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి ఆయన రుణం తీర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ కోరారు. మంగళవారం నరసన్నపేట మండలం ఉర్లాం లో జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న దాసన్న మాట్లాడుతూ నాలుగు సార్లు నియోజకవర్గానికి శాసనసభ్యుడుగా ఎన్నుకొన్న మీ అందరి అభిమానాలతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పనిచేసే ఘనత దక్కిందని రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా 32 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత మీ అందరి అభిమానంతోనే సాధ్యపడిందని, మళ్లీ మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కృష్ణదాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు . ఈ రాష్ట్రాం లోని సమస్యలపై ప్రణాళికాబద్ధంగా పరిశోధనా చేసి ప్రజా అవసరాలను గుర్తించి పేద ప్రజల అభివృద్ధికి పథకాలను రూపొందించి,పేద ప్రజలందరికీ ప్రయోజనాన్ని చేకూర్చిన, ప్రజల పై బాధ్యత కలిగిన, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన జగనన్న నాయకత్వానికి, చంద్రబాబు పాలన కి తేడా గమనించాలని విచక్షణతో వివేకముతో మీ యొక్క ఓటును వేసి మీకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలని, లబ్ధి చేకూరి తేనే ఓటు వేయండి అని అడిగిన జగనన్న నాయకత్వానికి, వెన్నుపోటులతో పైకొచ్చినచంద్రబాబు కుటీల రాజకీయానికి తేడా గమనించాలని కృష్ణ దాస్ అన్నారు. గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పాలనా కాలంలో మహిళలును మోసం చేసిన ఘనత ఆయనదైతే... మహిళలకు అన్నింటా పెద్దపీట వేయడం ఘనత జగన్మోహన్ రెడ్డి దని, మహిళలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని మహిళలు అందరూ అండగా నిలబడి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని ఆయన కోరారు. అనంతరం లిరాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యలి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో మేలుచేస్తేనే ఓటు వేయండి అని చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. నాలుగు సార్లు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసి మీ అందరి అభిమాన నాయక్నుడిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలబడిన దాసన్నకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మీ విలువైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి మీ అందరి అభిమాన నాయకుడు కృష్ణదాస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలుగుదేశం నాయకుల కళ్ళు తెరిపించాలని,కల్లబొల్లి మాటలతో ఇంటింటికి తిరుగుతున్న వారిని గమనించాలని చైతన్య అన్నారు. అనంతరము ఆసరా 4 విడత చెక్ ను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికిపాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ రాజాపు హైమావతి అప్పన్న, వైఎస్ ఎంపీపీ పాగోటి రాజారావు, చింతల వెంకటరమణ, జెసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, ఉపాధ్యక్షులు బగ్గు రమణయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, సర్పంచ్ పోలాకి నర్సింహామూర్తి, ఎంపీటీసీ పోలాకి రమణయ్య, సతివాడ రామానాయుడు, మండల సమాఖ్య అధ్యక్షురాలు చింతు శ్రీదేవి, ఎపిఎంలు, సిసిలు, సిఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

# లాండ్ ఫీల్‌పై రసాభస!





(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బాలకృష్ణ కూడా ల్యాండ్ ఫిల్ ఏర్పాటుకు తామంతా వ్యతిరేకమని అంటూ నినాదాలు చేశారు. టిడిపి నాయకులు బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ తాడి గ్రామాన్ని తరలించడానికి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు .ఇప్పటికే తాడి గ్రామంలో కాలుష్యం కారణంగా గ్రామస్తులు అనేక వ్యాధులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు కలుషితమయ్యాయని జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా తాడి గ్రామంలో పర్యటించి వాస్తవాలు తెలుసుకున్న తర్వాతే అనుమతులు మంజూరు చేయాలని తాము కోరుతున్నామని అన్నారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులు సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని అంటూ సమావేశం నుండి ప్రజలందరినీ వచ్చేయలని కోరుతూ వారు బయటకు వెళ్లిపోయారు. వారి వెనక సమావేశం హాజరైన వారు కూడా వెళ్లిపోవడంతో అధికారులు కూడా సభ ముగించి బయటికి వచ్చేసారు. ల్యాండ్ ఫిల్ కొరకు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో జరిగిన ప్రసంగాలు ,ప్రజల యొక్క అభిప్రాయాలు పై రికార్డ్ అయిన వీడియోలు పరిశీలించి, సాంకేతిక వివరాల ఆధారంగా ల్యాండ్ ఫిల్ అనుమతులు మంజూరు చేయాలా లేదా సిఫార్సు చేసే విషయాలపై తాను పరిశీలిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ఆర్ నాయుడు తాడిలో లాండ్ ఫీల్ ఏర్పాటును నిలిపివేయాలని ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ అధికారులు పి.ప్రసాదరావు, నాగిరెడ్డి , అనకాపల్లి ఆర్డీఓ చిన్ని కృష్ణ ,తాసిల్దార్ కనకారావు, రి సస్టైనబులిటీ ప్రతినిధులు లాల్ కృష్ణ, ఎర్రయ్య, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పైల జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, ఎం నీలబాబు , కన్నూరు వెంకటరమణ, జనసేన పార్టీ నాయకులు రావాడ సర్పంచ్ మోటూరి సన్యాసి నాయుడు, వైసీపీ నాయకుడు చిన్నారావు , సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వద్ద డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఫార్మా పరిశ్రమల కాలుష్యంపై మరో మారు సాధారణ ప్రజలు మాట్లాడకుండా రాజకీయ నాయకులే ప్రసంగాలు చేసి ప్రజల అభిప్రాయాలను అధికారులు పట్టించుకోకుండా చేయడం కొసమెరుపు.



# ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

## జిల్లా పరిషత్ సిఈఓ వెంకటరామన్



శ్రీకాకుళం, జనవరి 30( మేజర్ న్యూస్): ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సిఈఓ వెంకటరామన్ పిలుపునిచ్చారు. పిఎం విశ్వకర్మ పథకం పై మంగళవారం డిఆర్డిఎ సమావేశ మందిరంలో సెమినార్ కం ఒక రోజు అవగాహన కార్యక్రమం మాట్లాడుతూ విశ్వకర్మ పథకం ముఖ్య ఉద్దేశం వారి వారి వృత్తి పనులు చేసుకుంటున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పథకం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 18 రకాలైన కుల వృత్తులు వారిని గుర్తించినట్లు తెలిపారు. 3 లక్షల రూపాయలు వరకు రుణ సదుపాయం ఉంటుందని, వడ్డీ 5 శాతం మాత్రమే ఉంటుందన్నారు. అర్హత గల వారంతా విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఔత్సాహికులకు వారి వారి నైపుణ్యాన్ని గుర్తించి తగు శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఎల్డీయం సూర్యకిరణ్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకం శిక్షణకు హాజరైన వారికి మొదటి దశలో ఒక లక్ష రూపాయల రుణ ఇస్తుందన్నారు. 5 శాతం వడ్డీ తో రుణం తిరిగి చెల్లిస్తే తిరిగి మరోసారి 2 లక్షల రూాయలు రుణం అందజేస్తుందన్నారు. అందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు దాటిన వారంతా ఏ బ్యాంకులో ఎకౌంట్ ఉంటుందో ఆ నంబర్ లింక్ చేసి ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. శికణలో ఒక రోజుకు ఐదు వందల రూపాయలు ఇన్ సెంటివ్ కూడా ఇస్తారని చెప్పారు. శిక్షణకు హాజరైన వారికి వారి వృత్తికి సంబంధించి కిట్ ఒకటి ఇస్తారని వెల్లడించారు. స్వయంగా అభివృద్ధి చెందడానికి ప్రధానమంత్రి ఈ పథకం ఏర్పాటు చేసినట్లు వివరించారు. డిఆర్డిఎ పిడి విద్యాసాగర్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకానికి సంబంధించి ప్రస్తుతం ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకున్న వారే కాకుండా అర్హులైన వారికి అందరికి తెలియజేయాలని చెప్పారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రతీ ఒక్కరు పారిశ్రామికవేత్తలు కావాలని పిలుపునిచ్చారు. అర్హత కలిగిన వారికి భారత ప్రభుత్వం మొదటి విడతగా 5 శాతం వడ్డీతో లక్ష రూపాయలు బ్యాంక్ ద్వారా రుణాన్ని అందజేస్తుందని తెలిపారు. తీసుకున్న రుణాన్ని 18 వాయిదాలలో తిరిగి బ్యాంక్ లకు చెల్లించాలని, రెండవ విడతగా 2 లక్షల రుణాన్ని అందిస్తుందని వివరించారు. డ్వామా పిడి చిట్టిరాజు మాట్లాడుతూ విశ్వకర్మ పథకంలో అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, బ్యాంకు వడ్డీ 5 శాతం తో రుణం ఇస్తుందని చెప్పారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి భారత ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా పరిశ్రమల అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విశ్వకర్మ పథకంలో 18 సంవత్సరాలు నిండిన వారు ఈ పథకానికి అర్హులని, ఆన్ లైన్ లో విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే చాలా వరకు ఆన్ లైన్ లో ధరఖాస్తులు పెట్టుకున్నట్లు వివరించారు. 2 లక్షల రూపాయలు వరకు రుణాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి ఎంపికైన వారికి 5 నుండి 7రోజులు శిక్షణా తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ప్రోత్సాహకంగా రోజుకి 500 రూపాయలను భారత ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. సమయం ఇంకా ఉంది అర్హులైన వారంతా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. చేతి వృత్తుల వారిని ప్రోత్సహించేలా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. బిసి సంక్షేమ అధికారి అనూరాధ మాట్లాడుతూ విశ్వకర్మ పథకం స్వయంకృషి ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. కుల వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. బ్యాంకులో సివిల్ స్కోర్ పెరిగితే బ్యాంకు తిరిగి రుణం అందిస్తుందన్నారు. విశ్వకర్మ పథకంలో గ్రామ స్థాయి నుండి అర్హులైన వారంతా ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిపిఓ రవి కుమార్, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, ఎంఎస్ఎంఈ - డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఎడి డివిఎస్ఆర్ మూర్తి, ఎపిడిఈఈఎ రాష్ట్ర ఎన్ జి ఓ అధ్యక్షుడు పినమాల నాగ కుమార్, పరిశ్రమల శాఖ ఎడి రఘునాథ్, డిపిఆర్ఓ బాలమాన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## గత సంవత్సరం 10వ తరగతిలో

## స్కూల్ ఫస్ట్ అండ్ సెకండ్ విద్యార్థులకు నగదు వితరణ



భీమునిపట్నం, జనవరి 30, మేజర్ న్యూస్ : జీవీఎంసీ పరిధి 1వ వార్డు చిట్టివలసలో వున్న జిల్లా పరిషత్ హై స్కూల్ ల్లో గత ఏడాది పదవ తరగతి మొదటి మరియు రెండవ స్థానాల్లో పాస్ అయిన విద్యార్థులకు అభినందిస్తూ పాఠశాల పూర్వ విద్యార్థిని, భీమిలి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి నగదు బహూకరించి మరియు వారి తల్లిదండ్రుల్ని సన్మానించారు. అదేవిధంగా పాఠశాల ప్రధాన ఉపాధాయుల వార్ని అభినందిస్తూ, నేను వచ్చే ఎన్నికలలో గెలిచినట్లు అయితే ప్రతి గవర్నమెంట్ పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్. ఇ. ఓ. శివ రాణి, ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్, ఈశ్వరరావు, రేగాన అప్పారావు తదితరులు పాలుగోన్నారు.

## పెదరామబద్రపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**పాయకరావుపేట, జనవరి 30 మేజర్ న్యూస్:** పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోరాజాం ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడుచిక్కాల రామారావు,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,ఇసరపు తాతారావు,త్రిపర్ణ సత్యనారాయణ,కోడా కోటేశ్వరరావు, ఎంపిటిసి చక్రవర్తి,త్రిపర్ణ శీను,మేడిశెట్టి శ్రీను,నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ,గంపల సత్తిబాబు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు



**పాయకరావుపేట జనవరి 30 మేజర్‌న్యూస్:** పాయకరావుపేట టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో టిడిపి నాయకులు,బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లకు,క్లస్టర్ ఇన్చార్జిలకు పలు అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మల్లపురెడ్డి రమాకుమారి,పెదిరెడ్డి నాగ వెంకటరమణ,లెక్కల గోవిందు,గుల్లా నాగరాజు,వేములపూడి అప్పారావు,కట్ట శ్రీను,ఆది,దుర్గాప్రసాద్, చిరుకూరి పేర్రాజు,కసింకోట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



గరుగుబిల్లి, జనవరి30, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో మంగళ వారం మహాత్మాగాంధీ 76వ వర్ధంతి కార్యక్రమంను ఘనం గా నిర్వహించారు.ఈసంద ర్భంగా శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూ దనరావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమా వేశంలో శాఖ గ్రంథాలయం నిర్వాహకులు మధుసూద నరావు మాట్లాడుతూ అహిం సా మార్గంలో దేశానికి స్వాతం త్ర్యం తీసుకువచ్చిన మహనీ యుడు మహాత్మాగాంధీ అని తెలిపారు. తనతుది శ్వాస వరకు శాంతి, అహింసా మార్గా లను ప్రచారం చేశారన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురా వాలని కోరుకున్నారని, గ్రామా లు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామాలు స్వయంసమృద్ధి సాధించాలని ఆకాంక్షించారని గుర్తు చేశా

## తారువలో కోలాట కళాకారులకు చిరుతలు పంపిణీ



దేవరాపల్లి, జనవరి 30 మెజర్‌న్యూస్ : మండలంలోని తారువ గ్రామంలో కోలాటం కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కోలాట కళాకారులకు చిరతలు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో కళాకారులను ప్రోత్సహించడం చాలా అవసరమని అదే గ్రామానికి చెందిన అల్లు గౌరినాయుడు, సూరెడ్డి రాము నాయుడు, మంగమ్మ దంపతులు అన్నారు. వారి ఆర్థిక సహాయం తో అల్లు శ్రీనివా సరావు చేతులు మీదుగా 20 జతలు చిరతలు అందించారు. ప్రతి పల్లెల్లో ఇలాంటి కళాకారులను ప్రోత్సహించే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పిస్తే
# ఎమ్మెల్యేగా పోటీ చేస్తా




పాయకరావుపేట జనవరి 30 మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే పాయకరావుపేట ఎమ్మెల్యే గా పోటీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే తనయుడు మారుతి నారాయణ చక్రవర్తి తెలిపారు. విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించి నియమించబడ్డ కో చైర్మన్ సోమ శేఖర్ కు తన బయోడేటా తో కూడిన దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు.తన తండ్రి మారుతి ఆదియ్య ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు.అధిష్టానం తనకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలుపొంది తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో తనకు అందరితోనూ మంచి అనుబంధాలు ఉన్నాయని తెలిపారు.ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నియోజవర్గంలో గెలిచి 2004 ఎన్నికల పునరావృతం చేస్తానని అన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జనవరి 30,మేజర్‌న్యూస్ :పోలింగ్ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో అరకు నియోజక వర్గం సెక్టర్ అధికారులతో మంగళవారం ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి తరలింపుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజక వర్గం పరిధిలో 54 సెక్టర్లలో 304 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, రవాణా సదుపాయాలు, అందుబాటులో ఉన్న సమాచార వ్యవస్థలపై సెక్టర్ అధికారులకు అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల సిబ్బందిని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందిని తరలించడానికి బస్సులు, జీపులు కావాలో అధికారులను అడిగి నమోదు చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రహదారులు, సమాచార వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా తీసారు. సర్పంచులతో, గ్రామస్తులను సెక్టర్ అధికారులు కలిసింది లేనిది అడిగి తెలుసు కున్నారు.



పోలింగ్ కేంద్రాలకు అరకు తాహాశీల్దార్ కేంద్రానికి ఎంత దూరం, ఎన్ని గంటలు ప్రయాణించాలని సెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని మధ్యలో ఎక్కడా వాహనాలు ఆగకూడదని చెప్పారు.ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ బస్సులలో ఎన్నికల సిబ్బంది ప్రయాణించడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బస్సులు వెళ్లని గ్రామాలకు జీపులను కేటాయిస్తామని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం



కాగానే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు, మరుగుదొడ్ల మరమ్మతులు చేపడతామిన చెప్పారు. సెక్టర్ అధికారులు మరొక సారి పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్. ఓ, వి.వి.రమణ, ఎస్.డి.లి. పి. అంబేద్కర్, అరుకు నియోజక వర్గం ఐదు మండలాల సెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, జనవరి 30, మేజర్ న్యూస్‌జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిశ్రమల స్థాపన, అభివృద్ధి విషయంలో సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలన్నారు. పరిశ్రమలన్నీ భద్రతా ప్రమాణాలు తప్పక పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో హమాలీల చార్జీలను పెంచే విషయంలో త్వరగా నిర్ణయాలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పారిశ్రామికంగా త్వరితగతిన అభివృద్ధి చెందుతున్నందున పీఎం ఈజిపి కార్యక్రమంలో లక్ష్యాలు సాధించినప్పటికీ మరింత ఎక్కువగా లోన్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమంలో చేతివృత్తుల వారిని గుర్తించి రిజిస్టర్ చేయించాలని ఆదేశించారు. పారిశ్రామికప్రాంతాలలో చిన్న పిల్లలు, శిశువుల సంరక్షణకు ప్రత్యేకకేంద్రాలు ఏర్పాటుచేసేలా కంపెనీలను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, ఆర్డిఓ ఏ. చిన్నికృష్ణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం శ్రీధర్, ఏపీఐఐసీ జెడ్ ఎం త్రినాథ్, డిపిఓ ఆర్. శిరీష రాణి, పి డి డిఆర్డిఏ శచీదేవి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, ఇతర జిల్లా అధికారులు పారిశ్రామికవేత్తలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేరుపురంలో ఘనంగా రామాంజనేయ తీర్థ మహోత్సవం




చోడవరం జనవరి 30, మేజర్ న్యూస్ – మండలంలోని అంబేరుపురం గ్రామంలో రామాంజనేయ తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, బాల రాముని ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని జరిగిన ఈ తీర్థ మహోత్సవం సందర్భంగా స్థానిక రామాలయం, బజారు సెంటర్లో గల అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద తెల్లవారుజాము నుండి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మహిళా కోలాటం, భజనలు, కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు

# అనకాపల్లిలో క్రికెట్ అకాడమీ నా విజన్

### ఈ ప్రాంతంలో క్రీడాకారులను తయారు చేయడం నా లక్ష్యం
### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి

అనకాపల్లి, జనవరి 30, మేజర్ న్యూస్: టీమిండియా క్రికెటర్, వికెట్ కీపర్ విశాఖ ముద్దుబిడ్డ భరత్ ని అభినందించి గౌరవ సన్మానం చేసి, బైరా ఫౌండేషన్ తరపున వారికిఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని ఫౌండర్, చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి మంగళవారం తెలియజేశారు. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో అనకాపల్లి జిల్లాలో క్రికెట్ అకాడమీ పెట్టాలని, అది తన విజన్ అని తెలియజేశారు. అనకాపల్లి పార్లమెంట్ ప్రాంతం నుంచి ఇండియా టీం కి, ఐపిఎల్ కి ప్రాతినిధ్యం వహించేలా క్రీడాకారులను తయారు చేయడం బైరా లక్ష్యం అని తెలియజేశారు. దీనికి భరత్ సహాయ సహకారాలు అందించాలని కోరగా ఇండియన్ వికెట్ కీపర్ భరత్ స్పందిస్తూ తప్పక తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. దిలీప్ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# గనుల శాఖ అధికారికి కలెక్టర్ ప్రశంసలు

### నేడు పదవీ విరామణ కానున్న జాన్

పాడేరు, జనవరి 30:–మేజర్ న్యూస్ : నేడు బుధవారం పదవీ విరమణ గావించ నున్న జిల్లా గనుల శాఖ అధికారి ఎ. జాన్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రశంసించారు. బుధవారం పదవీ విరమణ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గూర్చి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎ. జాన్ 1992 ఆగస్టు ఐదవ తేదీన మొదటిసారిగా సాంకేతిక సహాయకులుగా అనంతపూర్ జిల్లాలో జాయిన్ అయ్యారు. తదుపరి వివిధ పదోన్నతులు పొంది రాయల్టీ ఇన్స్పెక్టర్ గా, సహాయ జియాలజిస్ట్ గా, సహాయ సంచాలుకులుగా



విధులు నిర్వర్తించారు. జిల్లాల విభజనకు ముందు విజయవాడలో సహాయక సంచాలుకులుగా పనిచేస్తూ బదిలీ పై జిల్లా గనుల శాఖ అధికారిగా అల్లూరి జిల్లాలో 202 మే ఒకటవ తేదీన జాయిన్ అయ్యారు. విధులు నిర్వహిస్తున్న కాలంలో అనేక పర్యాయములు మంత్రుల చేతుల మీదుగా, కలెక్టర్ల చేతుల మీదుగా ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు పొందారు.

## వాసవి ఆధ్వర్యంలో మహాత్మకి ఘన నివాళి



చోడవరం జనవరి 30, మేజర్ న్యూస్ – చోడవరం పట్టణంలోని బజారు వీధి, చిన్న సత్రం వాసవి భవన్ లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. సోమవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి భవన్ చైర్మన్ కొల్లూరు మంగరాజు, ప్రెసిడెంట్ పూసర్ల కిరణ్ మహాత్మా గాంధీ విగ్రహానికి మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వాసవి దేవాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్నం రాజు, కె.సంతోష్ కుమార్, పి లక్ష్మణరావు, ఎస్ శ్రీనివాసరావు, పి రామకృష్ణ, కె మణి కుమార్ ,ఎం చక్రవర్తి, చందు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవలకు ఎప్పుడూ గుర్తింపు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
### బదిలీ పై వెళ్తున్న జేసికి ఘన సన్మానం

పాడేరు, జనవరి 30,మేజర్ న్యూస్ :ఉత్తమ సేవలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, మంచి సేవలు అందించిన సంయుక్త కలెక్టర్ కార్తీక్ ఎప్పటికీ అందరికీ గుర్తుంటారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కొనియాడారు. మంగళవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో బదిలీ పై వెళ్తున్న సంయుక్త కలెక్టర్ కార్తీక్ ను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలసి ఘన0గా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జేసి గా అతి తక్కువ కాలం పనిచేసినప్పటికీ, అటు అధికరులలోను, ఇటు సిబ్బందిలోను మంచి పేరు తెచ్చుకున్నారని, ఎప్పుడు ఎ పని అప్పగించినా స్పోర్టివ్ గా తీసుకుని పని పూర్తి చేసేవారని అన్నారు. ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిడులు మధ్య గిరిజన ప్రజలకు చేరువగా అందించిన సేవలు భవిష్యత్తులో వారికి ఏంటో ఉపయోగ పడతాయని సూచించారు.ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ, కార్తిక్ చాలా చురుకైన వ్యక్తి అని, వెంటనే ఆకళింపు చేసుకోగలగటం ఆయనకి ప్రత్యేకమని కొనియాడారు. అదేవిధంగా కార్తిక్ ఆశావాది అని, అప్పగించిన పనిని ఏంటో భాద్యతతో పూర్తీ చేసే వరకు వదలరని, జిల్లా పరిస్థితులు, స్థితిగతులు ఆనతి కాలంలోనే ఆకళింపు చేసుకొనే మేధావి అని కొనియాడారు.సన్మాన గ్రహీత



సంయుక్త కలెక్టర్ కే. కార్తిక్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒ ల సహకారంతో, వారి సూచనలు సలహాలతోపనిచేయగలిగానని, సామాజికంగా, భౌగోళికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉత్తమ అధికారుల సమక్షంలో ఒత్తిడికి గురి కాకుండా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ అదికారులు, సిబ్బంది, ఐటిడిఎ అధికారులు, సిబ్బంది, ఘన0గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వివి రమణ, ప్రత్యేక ఉప కలెక్టర్లు పి అంబేద్కర్, పి మురళి కృష్ణ, వివిఎస్ శర్మ, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు కొండల రావు, డిఎల్ డిఓ శాంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వోల డైరీ ఆవిష్కరణ



అనకాపల్లి జనవరి 30 మేజర్ న్యూస్:గ్రామ రెవెన్యూ అధికారులు యూనియన్ ఆధ్వర్యంలో తయారుచేసిన డైరీని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా వీఆర్వోల డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ ఎం..జాహ్నవి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్ జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఆర్డిఓఏ చిన్నికృష్ణ, జిల్లాలోని వి.ఆర్.ఓ. లు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య



దేవరాపల్లి, జనవరి 30 (మేజర్ న్యూస్) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని స్థానిక సర్పంచ్ రొంగలి వెంకటరావు (నీలిమ ) అన్నారు. మండలంలోని కొత్త పెంట గ్రామంలో రెండవ పర్యాయం జరుగుతున్న జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా చేయి పట్టుకుని నడిపించే జనం ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించే బృహత్తరమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన జగనన్న సురక్ష కిట్లను అందజేశారు. వేచలం పిహెచ్సి వైద్యాధికారి బి. హారిక ఆధ్వర్యంలో 391 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు రోజా రాణి ( గైనకాలజిస్ట్), మహమ్మద్ అమీర్ తో పాటు స్థానిక మాజీ సర్పంచ్ రొంగలి శంకర్రావు, వైసిపి నాయకులు, పిహెచ్సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన

అనకాపల్లి, జనవరి 30, మేజర్ న్యూస్ నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు ఎలక్ట్రిషియన్ కోర్సులో 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఎలక్ట్రిషియన్ కోర్స్ లో ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తం నేరుగా ఎస్. వి. ఎస్.ఎస్. దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు 10 వ తరగతి పాసై 15 సం. నుండి 45 సం.ల వయసు గలవారై ఉండాలన్నారు. మహిళా అభ్యర్థులు కూడా అర్హులేనని తెలిపారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టేషనరీ ఉచితముగా అందజేయ బడుతుందన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పించబడునని ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు. ఆసక్తి గలవారు 7780275922 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు

# ఉపాధి కూలీ బకాయిలు వెంటనే చెలించాలి సిపిఎం డిమాండ్

దుంబ్రిగుడ మేజర్ న్యూస్:–ఉపాధి బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. మండలంలోని సాగరపంచాయతీ అడ పవలసలో సిపిఎం పంచాయతీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతనెల డిసెంబర్ ,జనవరినెలలో2వారాలనుంచి 4వారాలుకాపీతోటలచుట్టు రాతికట్టడాలు పనులు చేశారన్నారు.కానీ నేటివరకు బిల్లులుఅందక ఉపాది కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బిల్లులు అందక ఉపాధి కూలీలు సంక్రాంతి పండగ కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. తక్షణమే ఉపాధికూలీలకు బకాయి ఉన్న నిధు లను వారి వ్యక్తిగత ఖాతాలో జమచేయాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతా మని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి పూర్ణిమ్మ,టి నూకరాజు, కె బలరాం,టి పాపారావు, చెడ్డ రఘు,కె రాజేష్ బి నూకరాజు,వి సంతోష్ ,చెడ్డ రామూర్తి. తదితర శాఖ సభ్యులు పాల్గొన్నారు



## నేడు విజయనగరంలో జాబ్ మేళా

అనకాపల్లి ,జనవరి 30, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా విజయనగం జిల్లాలో గల సత్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (సీతమ్) కళాశాల, గాజులరేగ, విజయనగరం నందు ఈ నెల 31 న సుమారు 80 కంపేనీలతో రీజినల్ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి. చాముండేశ్వరరావు గారు తెలియజేసారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి నుండి పి .జి వరకు చదువుకొని 18 నుండి 30 సంవత్సరముల లోపు వయస్సు గల యువతీ మరియు యువకులు పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు 9014765287, 7036363272 ,నంబర్లను సంప్రదించగలరు .

## న్యాయవాదుల పోరాటానికి బైరా ఫౌండేషన్ సంపూర్ణ మద్దతు

### ఇది ప్రజల కోసం న్యాయవాదులు చేస్తున్న పోరాటం

### - బైరా ఫౌండేషన్ వైస్ చైర్మెన్ బ్రహ్మనాయుడు



అనకాపల్లి, జనవరి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజల కోసం న్యాయవాదులు చేస్తున్న ధర్నాకు బైరా ఫౌండేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని బైరా ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్, దిలీప్ చక్రవర్తి సోదరుడు బ్రహ్మనాయుడు అన్నారు. అనకాపల్లి న్యాయస్థానం వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి మా బైరా ఫౌండేషన్ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని, ఇది ప్రజల ప్రయోజనాలకు సంభంధించిన చట్టమని, ఈ చట్టం గురించి బైరా ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సివిల్ సర్వీసెస్, డిఫెన్స్ లో పనిచేసి ప్రజలకు మంచి చేద్దామని బైరా దిలీప్ చక్రవర్తి రాజకీయాలకు రావడం జరిగిందని, ప్రజల కోసం మీరు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రజలకు నష్టం కలిగించే చట్టాన్ని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తోందని, దానిని ఖచ్చితంగా నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయి, ఇతర న్యాయవాదులు, నడిపల్లి గణేష్, కరణం శ్రీనివాసరావు( చెక్కలన్న) మామిడి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపితకు ఘన నివాళి



విశాఖపట్నం జనవరి 30, మేజర్‌న్యూస్: అహింస, సత్యాగ్రహమే ఆయుధంగా మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయులు భారత జాతిపిత మహాత్మాగాంధి అని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, డాక్టర్ వి. సన్యాసిరావు లు పేర్కొన్నారు. మంగళవారం వారు జీవీఎంసీ సమీపంలోనున్న వైయస్సార్ సెంట్రల్ పార్క్ వద్ద మహాత్మా విగ్రహానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా భారత దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్య సాధనకు అవిశ్రాంత కృషిచేసిన మహనీయులు బాపూజీ అని, సమస్త విశ్వానికి శాంతి సందేశాన్ని ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని, ఈరోజు వారి 76వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. "క్లీన్లీనెస్ ఈజ్ నెక్స్ట్ టు గాడ్లీనెస్" అనే మహా మంత్రాన్ని సూచించిన ఆ మహాత్ముని వర్ధంతి నాడు "జాతీయ పరిశుభ్రతా దినోత్సవం" గా మన దేశం ప్రకటించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, డి సి ఆర్ ఫణి రామ్, కార్యదర్శి నలనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ వాసుదేవ రెడ్డి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

### జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్



విశాఖపట్నం జనవరి 30, మేజర్‌న్యూస్: ప్రపంచ శాంతికి మార్గదర్శి జాతిపిత మహాత్మా గాంధీ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ కొనియాడారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు గాంధీజీ అని, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మహనీయుడి అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 76వ వర్ధంతి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని పార్కులో మంగళవారం జరిగింది. డిఆర్‌ఓ కె. మోహన్ కుమార్ తో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటిని అహింసా మార్గంలో ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు. తన తుది శ్వాస వరకు శాంతి, అహింసా మార్గాలను ప్రచారం చేశారన్నారు. గ్రామ పంచాయతీలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఈశ్వరరావు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొని గాంధీకి నివాళు

## మహాత్మా గాంధీ 76వ వర్ధంతి



విశాఖపట్నం జనవరి 30, మేజర్‌న్యూస్:అహింస, సత్య గ్రహలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ స్వతంత్రాన్ని ప్రసాదించిన మహా నాయకుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా, విశాఖపట్నం ఆఫీస్ లో గౌరవనీయులు మాజీ పార్లమెంట్ సభ్యులు ,మాజీ మంత్రివర్యులు శ్రీ కొణతాల రామకృష్ణ గారు మరియు జనసేన పార్టీ 22 వార్డ్ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ గారు చాలాసాని గాంధీ గారు, జనసేన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్స్ కిరణ్ ప్రసాద్ గారు ,నాగ లక్ష్మి చౌదరి గారు ,త్రివేణి గారు,శారిని దేవి, ధనలక్ష్మి, పోతు వెంకట ప్రసాద్,చంద్రశేఖర్ నివాళులు అర్పించరు.

## కళాభారతిలో త్యాగరాజ కృతులకు పట్టాభిషేకం

### - కమనీయంగా మాడవీధుల్లో ఊరేగింపు, త్యాగరాజ పంచరత్న సేవ



విశాఖపట్నం కల్చరల్, జనవరి, 30, మేజర్‌న్యూస్:వయో భేదాన్ని మరచి ఆబాల గోపాలం రాగ తాళ మేళవింపుతో త్యాగరాజ కృతులు గానం చేస్తుంటే ఆహుతులు తన్మయత్వానికి లోనయ్యారు. వి ఎం డి ఏ నేతృత్వంలో త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో పిఠాపురం కాలనీలోని కళాభారతి ఆడిటోరియం లో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రాంగణంలోని త్యాగరాజస్వామికి, శ్రీ సీతారామ పరివారానికి అష్టోత్తర పూజలు నిర్వహించి కార్యదర్శి రాంబాబు త్యాగరాజ వేషధారి అయి ఉంచ వృత్తి చేస్తూ ముఖ్య అతిథి సంగీత కళానిధి డాక్టర్ నైవేలి సంతానగోపాలన, ట్రస్ట్ అధ్యక్షులు, సభ్యులు వెంటరాగా అసంఖ్యాకంగా కళాకారులు త్యాగరాజు కీర్తనలు గానం చేస్తూ ఉండగా కళాభారతి చుట్టూ మాడవీధులలో శోభయమానంగా ఊరేగింపు సాగింది. అనంతరం వేదికపై నేత్రపర్వంగా త్యాగరాజ ఘన పంచరత్న సేవ హృద్యంగా సాగింది. సుమారు 120 మంది వివిధ వాద్య కళాకారుల సమ్మేళనంతో గాయక బృందం వీనుల విందు చేసింది. గురువిళ్ళ తర్వాత గురువిళ్ళ అప్పన్న బృందం నాదస్వర కచేరి శ్రావ్యంగా సాగింది. ఉదయం నుంచి రాత్రి పర్యంతం 10 నిముషాలు వ్యవధితో 49 కచేరిలు, 15 నిమిషాలవి 2 కచేరిలు, 30 నిమిషాలవి 8 జరిగాయి. మొత్తం 95 మంది కళాకారులు పాల్గొన్నారు.సీనియర్ కళాకారుల కచేరిలలో ప్రసిద్ధ వైలిన్ విద్వాంసులు ద్వారం దుర్గా ప్రసాదరావు కచేరి శ్రోతలను సమ్మోహితులను చేసింది. శారదా సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో వారి శిష్యులు పలు త్యాగరాజ కీర్తనలు గానం చేసి మెప్పించారు.

## అసెంబ్లీ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దరఖాస్తు చేసిన జీవీఎస్ కమలాకర్ రావు




విశాఖపట్నం జనవరి 30, మేజర్‌న్యూస్: ఆంధ్రాలో సార్వత్రిక ఎన్నికలు జరిగే సమయం దగ్గర పడటంతో ఉత్తర నియోజకవర్గం భీమిలి నియోజకవర్గం కు శాసనసభ్యులుగా మరియు పార్లమెంట్ సభ్యులుగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు జి వి వి ఎస్ కమలాకర్ గతంలో ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులుగా పోటీ చేశారు మరియు భీమిలి నియోజకవర్గం లో కూడా పనిచేసిన అనుభవం ఉంది అందుకనే ఈరోజు ఉదయం విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డి మరియు సీనియర్ నాయకులు సమక్షంలో పోటీ చేసేందుకు దరఖాస్తు చేసినారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశిస్తే ఉత్తర నియోజకవర్గం లేదా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులుగా పార్టీ హై కమాండ్ ఆదేశిస్తే విశాఖ పార్లమెంట్ సభ్యులుగా కూడా పోటీ చేస్తానని తెలిపారు. దేశం, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మరల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని అప్పుడే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ప్రజలు ఆంధ్ర రాష్ట్ర విభజన జరిగిన తర్వాత గత పది సంవత్సరాలుగా వైసీపీ పార్టీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని మాయమాటలు చెప్పి ప్రజలు నమ్మించి మోసం చేశారని ఈ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రజలకు చెప్పేది ఒకటి అక్కడ ఢిల్లీ వెళ్లి మోడీ గారి దగ్గర ప్రత్యేక హోదా కోసం స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కోసం మాట్లాడే పరిస్థితి లేదు వైసీపీ పార్టీల వైఖరిని చూసి ప్రజలు విసిగిపోయారు ఇప్పుడు ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారు అందుకే అందరూ కాంగ్రెస్ నాయకత్వం కోరుకుంటున్నారు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రాష్ట్రం అన్ని జిల్లాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ మరల పూర్వ వైభవం తీసుకొస్తున్నారు ఇప్పటికే చాలా మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వస్తుందని ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఆయన తెలియజేశారు

## హ్యాపీ బర్త్డే ప్రసాద్ అన్నా

### అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు.



అనకాపల్లి, జనవరి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ జన్మదినం సందర్భంగా మునగపాకలో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు పాల్గొన్నారు. అనంతరం బొడ్డేడ ప్రసాద్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, సాలువా కప్పు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట కోడూరు గ్రామ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



గాజువాక, జనవరి 9 మేజర్ న్యూస్:మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పెదగంట్యాడ గంగవరం జంక్షన్ వద్ద గాంధీజీ విగ్రహానికి ఐఎన్టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాపు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి,బ్రిటిష్ వారిని దేశం నుంచి పాలద్రోలి,స్వాతంత్రం సంపాదించుకోవడానికి అన్ని వర్గాలను ,అన్ని ప్రాంతాల వారిని కలుపుకొని ముందుండి నడిపించి స్వాతంత్రం సంపాదించారన్నారు. న్యాయవాదిగా పదవులతో సంబంధం లేకుండా దేశ ప్రజలను ఒక తాటిమీదకు తీసుకువచ్చారని, మహాత్ముని ఆశయాలతోనే ఐఎన్టియుసి యూనియన్ ఆవిర్భవించిందని, దేశంలోనే అతిపెద్ద యూనియన్ గా కొనసాగుతూ అన్ని వర్గాల హక్కులను కాపాడబడుతున్నాయని ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తొలినాళ్లలో స్వార్ధపరుల చేతుల్లో ప్రాణాలు పోగొట్టుకున్నారని, గాంధీజీ మార్గాన్ని ఎన్నో దేశాలు మార్గదర్శకంగా తీసుకుని శాంతిని పెంపొందింప చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సే నాయుడు, బి ఎన్ రాజు,పీవీ రమణమూర్తి పులి రమణారెడ్డి, గుందేసి ప్రభాకర్ రెడ్డ, కొమ్ము ప్రసాద్, సత్యారావు, రాథోడ్, మంత్రి గోపీనాథ్, జెర్రిపోతుల మోహన్ కుమార్, గోపిశెట్టి వెంకట్రావు, మింది దేవుడు,మధు, ఎల్లాజీ ,సింహాచలం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రత్యేకహోదా విభజన హామీలు ముగిసిన అధ్యాయాలు కావులి



విశాఖపట్నం జనవరి 30, మేజర్‌న్యూస్: స్వార్ధం కోసం ముగింపబడిన అధ్యాయాలు ప్రజా ఉద్యమాల ద్వారా అందరం కలిసి వీటిని సాధించుకుందాం, మన సత్తాని తెలియచేద్దాం. 2014వ సంవత్సరములో అన్ని పార్టీలు ఇచ్చిన ఎన్ఏసిలతో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి కొత్తగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ విభజన సమయంలో కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోరీదా ఇవ్వాలని విభజన చట్టం గురించి జరుగుతున్న చర్చల సందర్భంగా రాజ్యసభలో అప్పటి ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ గారు ఐదు సంవత్సరాలు ఇవ్వాలని ప్రతిపాదించగా, అప్పుడు ప్రతిపక్షంలో వున్న భారతీయ జనతాపార్టీ ఐదు సంవత్సరాలు సరిపోదు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇవ్వాలి అని ప్రతిపాదించింది. కానీ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రత్యేక హోదా గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. తరువాత ప్రత్యేక హోరీదా గురించి ఎవరు మాట్లాడనూలేదు. కానీ అప్పటినుండి ప్రత్యేక హోరీదా విభజన హామీల సాధన సమితి పోరాటం కొనసాగిస్తూనే వుంది. ఆ తరువాత 2014 ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ వారి వారి మ్యానిఫెస్టోలలో ప్రత్యేక హోదా ఇస్తాము అని నమ్మబలికారు. 2014 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఆ సమయంలో కేంద్రంలో ఎన్నికైన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, ప్రత్యేక హోరీదా ఇవ్వలేము, ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని ప్రకటించగా దానికి రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం వంత పాడింది. అప్పుడు ప్రత్యేక హోదా వద్దు, ప్యాకేజే ముద్దు అని ఎవరైతే ప్రత్యేక హోరీదా కోసం వీధుల్లోకి వచ్చి ఉద్యమాలు చేశారో, వారిపైన కేసులు నమోదు చేయడం కూడా జరిగింది. కొన్ని రోజుల్లోనే ప్యాకేజి వద్దు, ప్రత్యేక హోదానే కావాలి అని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకొని, కేంద్ర ప్రభుత్వంపై తెలుగుదేశం, వై.సి.పి. రెండు పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ అవిశ్వాస తీర్మానం వీగిపోతుందని తెలిసి కూడా ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే చేసిన ప్రహసనం అని అందరికి తేటతెల్లమైంది,మరలా 2019లో ఎన్నికలు వచ్చాయి, ప్రత్యేక హోదాని అన్ని పార్టీలు మ్యానిఫెస్టోలో మరలా పొందు పరిచాయి. ప్రచార సమయంలో శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు, 25 ఎం.పిలను ఇవ్వండి, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని తెలిపారు. ఇది సమ్మి ప్రజలు ఆ పార్టీకి చెందిన 23 ఎం.పిలను గెలిపించారు. కాని ప్రధానమంత్రితో జరిగిన తొలి భేటీ తర్వాత ముఖ్యమంత్రి హోరీదాలో శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు కేంద్రంలో వున్న పార్టీకి ఎక్కువ ఎం.పిలు వున్నారు. కాబట్టి మన అవసరం వారికి లేదు, వారికి 250 ఎం.పి.లు వచ్చి వుంటే అప్పుడు మన అవసరం వారికి వుండేది. అందువల్ల రాబోయే భేటీలలో ప్రధానమంత్రి గారిని సార్ నూ రాష్ట్రానికి ప్రత్యేక హోరీదా ఇవ్వండి అని విన్నపం చేసుకోగలను కాని వారిని శాసించలేను అని సెలవిచ్చారు. దీనితో ప్రజలలో ప్రతేక హోరీదా ఎప్పటికీ రాదు అన్న నిరుత్సాహక అభిప్రాయాన్ని తీసుకు వెళ్ళారు. కానీ ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి తన పోరాటాన్ని కొనసాగిస్తూనే వచ్చింది. గత 5 సంవత్సరాలలో నాలుగుసార్లు ప్రత్యేక హోరీదా తీసుకురాగలిగే అవకాశాలు మన ప్రజాప్రతినిధులకు వచ్చాయి. 1. 2019వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం సిటీకెనిస్ అమెండ్మెంట్ యాక్ట్ (సిఏఏ) ప్రవేశపెట్టినప్పుడు ఆ చట్టం ఆమోదింపబడటానికి కేంద్ర ప్రభుత్వానికి రాజ్యసభలో తగినంత బలం లేని సందర్భంలో మన రాష్ట్రంలోని రెండు పార్టీలు అంటే తెలుగుదేశం మరియు వై.సి.పి.లు కేంద్రం మీద ప్రత్యేక హోదా కోసం ఒత్తిడి తీసుకురావడానికి అది సరియైన సమయం అని తెలిసికూడా ఉద్దేశ పూర్వకంగా ఆ బిల్లుకు మద్దతు ఇవ్వడం జరిగింది. 2. 2021వ సంవత్సరంలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా మరి ఒకసారి కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం వచ్చింది. అప్పుడు కూడా ఈ రెండు పార్టీలు భారతీయ జనతాపార్టీ అడగకముందే మీ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నామని ప్రత్యేక హోరీదా సాధనపట్ల శ్రద్ధ చూపించకుండా పైవారి మెప్పు సంపాదించడం కోసం పోటీలు పడ్డాయి. 3. ఆ తరువాత జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికలలో కూడా అదే నిష్క్రియతను రెండు పార్టీలు ప్రదర్శించాయి. 4. 2023 ఆగష్టు నెలలో ఢిల్లీ ప్రభుత్వ ఉద్యోగులు నియామక చిల్లు సందర్భంగా మరలా ప్రత్యేక హోదా సంపాదించుకోవడానికి దొరికిన అద్భుత అవకాశాన్ని ఉద్దేశపూర్వకంగా వదిలేశారు. ఈ విధంగా అన్ని పార్టీలు కలిసి ప్రత్యేక హోదా సాధన విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల్ని మోసం చేశారు. ఇప్పటికే చేస్తూనే ఉన్నారు.మన రాష్ట్రంలో ఉన్న పార్టీలు, ప్రభుత్వాలు పైన పేర్కొన్న విధంగా ప్రవర్తిస్తే, కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం అంటే ఫైనాన్స్ కమీషన్ వారు ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోరీదా ఇవ్వాల్సిన అవసరం లేదు అన్న కుంటిసాకును నెపంగా తీసుకున్నారు. దానితో ప్రత్యేక హోరీదా ముగిసిన అధ్యాయమేనని వారు వెల్లడించడం జరిగింది. మన వాళ్లు తలవూపడమూ జరిగింది. కానీ 15వ ఫైనాన్స్ కమీషన్. చైర్మన్ శ్రీ ఎన్.జె. సింగ్ రాసిన "పోర్ టైట్స్ ఆఫ్ పవర్" అన్న పుస్తకంలో వారు ప్రత్యేక హోదా ఇచ్చే అధికారం ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ఉందని స్పష్టంగా తెలియచేశారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి వారు పాండిచ్చేరి ఎన్నికల సందర్భంగా భారతీయ జనతాపార్టీని అధికారంలోకి తెస్తే పాండిచ్చేరికి రెండు లక్షల ఉద్యోగాలు మరియు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారు. మరి అప్పుడు 14వ ఫైనాన్స్ కమీషన్ కుంటిసాకు గుర్తుకు రాలేదా?

## ఉచిత మెగా వైద్య శిబిరం



గాజువాక, జనవరి 29, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ 75 వర్ధంతి సందర్భంగా గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ మండలం శ్రీ దుర్గా శ్రీనివాస ఫ్యాబ్రికేషన్ వర్క్స్ షాప్ వద్ద జాగరపు శ్రీను ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, సౌత్ ఏసిపి త్రినాథ్ ,న్యూ పోర్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎర్రం నాయుడు మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి , వైయస్సార్సీపి గాజువాక ఇంచార్జ్ ఉరుకూటి రామచంద్ర రావు విచ్చేసి వైద్య శిబిరాన్నీ ప్రారంభించారు.అనతరం కంటి,దంత వైద్య, ఉచిత గుండెకు సంబంధించిన టెస్టులు వైద్య పరీక్షలు చేశారు అనంతరం రోగులకు ఉచితంగా మందులు ముఖ్య అతిథులు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పల దేవన్ రెడ్డి, వార్డ్ కార్పొరేట్లు రాజన్న రామారావు, గంధం శ్రీను, పులి రమణారెడ్డి, గంట్యాడ గురుమూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువ శ్రీ, బోగాదీ సన్నీ , పల్లా రమణ, తోకాడ అప్పారావు, నక్క రమణ, పిట్టా రెడ్డి, సంపంగిశ్వరరావు , డివి రమణ, రమణారెడ్డి మరియు స్వచ్ఛంద సంస్థలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులను నిలువునా మోసం చేసిన వైఎస్.జగన్ ప్రభుత్వం



విశాఖపట్నం జనవరి 30, మేజర్‌న్యూస్:గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను వైఎస్.జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందని తెలుగుదేశం పార్టీ యువనాయకులు, మిషన్ కర్షకదేవోభవ జాతీయ అధ్యక్షులు ఆదారి కిషోర్ కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సచివాలయ శాఖ సీఎం వైఎస్.జగన్ రెడ్డి మానస పుత్రిక అని చెబుతూ, ఉద్యోగులను మభ్యపెడుతూ నేటికీ ఈప్రభుత్వశాఖకు చట్టబద్ధత తీసుకురాలేదన్నారు. చట్టబద్ధత లేని ప్రభుత్వశాఖ ఉద్యోగులకు రక్షణ ఎక్కడ ఉంటుందో ఉద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. అంతేకాకుండా పీఆర్సీని అమలు చేస్తున్నట్టు ప్రకటించిన ప్రభుత్వం నేటికి సదరు పీఆర్సీ అరియర్స్ ఇవ్వలేదని, రెండేళ్ల తరువాత సర్వీసును రెగ్యులర్ చేస్తామని చెప్పి అదనంగా 9 నెలలు ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకోలేదా అని ప్రశ్నించారు. సర్వీసు రెగ్యులర్ చేసిన తరువాత ఏపీ సబార్డినేట్ సర్వీసు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన రెండు ఇంక్రిమెంట్ల విషయంలో నేటికీ ఎలాంటి ప్రకటనే చేయకపోవడం ఉద్యోగులను మోసం చేసినట్టు కాదా అని నిలదీశారు. నేటికీ కొన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులకు సర్వీసు రూల్స్, ప్రమోషనల్ ఛానల్ ఏర్పాటు చేయలేదన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఒకేసారి 1.25లక్షలు ఉద్యోగాలు భర్తీచేశామని తెగ ప్రచారం చేసుకునే ప్రభుత్వం అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులకు కల్పించిన ప్రయోజనాలను సచివాలయ ఉద్యోగులకు మాత్రం ఎందుకు అమలు చేయలేదో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీకే ఓట్లు వేయించుకునే విధంగా ఆఖరి క్యాబినెట్ సమావేశం వరకూ గ్రామ, వార్డు సచివాలయశాఖకు చట్టబద్ధత కల్పించే అంశంపై ప్రభుత్వం ప్రకటన చేయలేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సచివాలయ శాఖకు ఈ క్యాబినెట్ లో చట్టబద్ధత కల్పించడంతోపాటు, ఉద్యోగులకు గత పీఆర్సీ లో ఇవ్వాల్సిన అరియర్స్..9నెలల కాలానికి 2 డిఏలు, సర్వీసు రెగ్యులైజేషన్ సమయంలో ఇవ్వాల్సిన రెండు ఇంక్రిమెంట్లను వెంటనే విడుదల చేయాలని ఆదారి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యోగులను మోసం చేసిన తీరును రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులకు ఇతర ప్రభుత్వశాఖల ఉద్యోగులకు తెలియజేసి వారి చైతన్య పరిచి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## గాంధీజీ కళలుగన్న స్వరాజ్యం టీడీపీతోనే సాధ్యం



భీమునిపట్నం, జనవరి 30, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకోసం, స్వచ్ఛమైన స్వరాజ్య స్థాపనకోసం యువత అడుగులు వేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. భీమిలి బీచ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ పార్క్ వద్ద ఉన్న బాపూజీ విగ్రహానికి గంటా నూకరాజు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంద హస్తాల్లో దేశం ఉజడేటప్పుడు దేశానికి స్వాతంత్ర్యం రప్పించి పౌరులకు స్వరాజ్య సుపరిపాలన అందించాలన్న ఏకైక లక్ష్యంతో అవిశ్రాంతంగా అహింసా పోరాటం చేశారని అన్నారు. దేశంలో ఉండే యువతను చైతన్య పరచి దేశం ఏమి కోల్పోతుందో గ్రామ గ్రామానికి తిరిగి వివరించడంలో గాంధీజీ నైపుణ్యం ఎనలేనిదని అన్నారు. బాపూజీ స్ఫూర్తితో నాడు ఎంతోమంది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయుటకు ముందుకు వచ్చారని అన్నారు. అహింసా సిద్ధాంతంతో కొందరు, హింసతోనే స్వాతంత్ర్య%శీ% ఫలిస్తుందని మరికొందరు వేర్వేరు రకాలుగా ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించారని అన్నారు. ఆ పోరాటపటిమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు. స్వాతంత్ర్య%శీ% అనంతరం ఈ దేశంలో ఉండే ప్రతీ పౌరుడు సంతోషంగా ఆనందంగా ఉండాలని, ఎవరూ ఆకలితో పస్తులుండకూడదని గాంధీజీ కళలుకనేవారని అన్నారు. జాతిపిత కళలుగన్న స్వరాజ్యం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని, అందుకోసం యువత ప్రతీ ఒక్కరూ సహృద్భావంతో ఆలోచన చేయాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, అప్పికొండ నూకరాజు, శ్రీనివాసరావు మాస్టర్, పిళ్ళా తాతారావు, వాసుపల్లి వంశీ, జనసేన నాయకులు కొక్కిరి కిషోర్, పీరుపిల్లి రాజు, కొక్కిరి వీర్రాజు, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో : స్థానిక గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో ఆదర్శ హిందీ ప్రేమి మండలి వ్యవస్థాపకులు కె. ఎస్. ఆర్. కృష్ణారావు, గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు గాంధీ చిత్ర మొత్తానికి పూలమాలేసి నివాళులర్పించారు

## వైసీపీ జిల్లా అధ్యక్షులు జన్మదిన శభాకాంక్షలు తెలిపిన వీసం

నక్కపల్లిబీ జనవరి 30, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ జన్మదినం సందర్భంగా మునగపాకలో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో వైకాపా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం బొడ్డేడ ప్రసాద్ ను కలిసి సాలువా కప్పి ,పూలమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.వీసం వెంట నక్కపల్లి వైఎస్ ఎంపిపి వెలగా ఈశ్వరరావు,గొడ్డిచెర్ల పిఏసిఎస్ ఇంచార్జి పొడగట్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.